565) శంకరాభరణం

ప॥ దనుజులు గనిరి తత్త్వమిది । వనజాక్షుని కృప వసించనేలా ॥

**************************************************************************



**************************************************************************

చ॥ వారి పరమాత్ము డనాది పురుషుడు । సురలకు నరులకు సులభుడు ।
హరి కోపముతో నన్యుల వరములు । సరిగా వెంచగ జగములలోన ॥

చ॥ వేదాంత విదుడు విష్ణుడు కృష్ణుడు । శ్రీదేవికి బతి శేఖరుడు ।
పోది బరస్తుతి పుణ్యముకంటే । పాదుగ హరి దిట్టే పాపము మేలు ॥

చ॥ నారాయణు డున్నతు డచ్యుతు డు- । పకారుడు శ్రీవేంకటేశవిభుడు ।
చేరి యీాతడే శిక్షించ రక్షించ । పూరదయివములు వొగి నితని సరా ॥